# జ్ఞానోదయం

-: రచన :-
కుమారి కె. అరుణ

సూర్యోదయమైంది. అరుణ కిరణాలు గడ్డిమీసున్న మంచు బిందువులపైబడి ముత్యాల్లా మెరుస్తున్నాయి. పక్షులు నిద్రలేచి కలకలరవం చేస్తున్నాయి. కోయిలలు మత్తుగా ఆపలించి ఏయనికంఠంవిప్పిమనోహరంగా పాడటం ఆరంభించాయి. ఆదమర్చి నిదురపోతున్న మయూరాలు తీయగా వినిపిస్తున్న పాటకు త్రుళ్ళిపడిలేచి పాటకనుగుణంగా నాట్యంచేయసాగాయి. వీనులవిందుగా పాటనాలకిస్తూ, మయూరాల నాట్యాన్ని మైమర్చి తిలకిస్తూ హద్దులు మీరిన ఆనందంతో లేళ్ళు ఆ ప్రదేశమంతా స్వేచ్ఛగా సంచరిస్తున్నాయి. దూరానమందంగా ప్రవహించే సెలయేరు ప్రకృతిలోని మార్పును గమనించి చలాకితనం తెచ్చుకొని గలగలమని మధురశబ్దంచేస్తూ కోయిల గాత్రంలో తను శ్రుతికల్పింది. ఒడునే ఉన్న తెల్లని పొడియిసుక నీరెండలో మెరిసిపోతూ తనచెలి అంతరంగాన్ని గమనించి పక్కన నవ్వకొని పైకి గంభీరం దాల్చింది. కొన్ని గంటల క్రితం నిశ్శబ్దమే రాజ్యంచేసిన ఆ ప్రదేశమంతా సూర్యోదయం కావడంతో పక్షుల కిలకిలరావాలతో కోయిలలకూ. కూలతో, మయూరాల నృత్యాలలో సెలయేటి గలగలలతో నిండి రమణీయంగా ఉంది కుటీరంబయడ నిల్చున్న ఇనాక్ ప్రకృతినంతా క్షణం అవలోకించి మౌనంగా తనలోతానే ఏమిటో తలపోస్తుండి పోయాడు. రివ్వున వీచే ప్రాతః చలిగాలులకు నల్లనికెశాలు చెదిరి అతని ఫాలభాగంమిదికి పడ్తు_లేస్తూన్నాయి గంభీరమైన అతని మోములో ఎటువంటి భావాలకు తావులేకపోయిన; విషాద భరితమైన అతని నేత్రాలమాటున మాత్రం ఏదో బాధ తొంగిచూస్తూంది తెల్లని సిల్కు దుస్తులలో నీరెండలో పాలరాతి విగ్రహంలా భ్రమ కలిగిస్తున్నాడు. హఠాత్తుగా ఇనాక్ ఎర్రని అధరాలపై క్షణం చిరునవ్వు తళుక్కున మెరిసిమెరుపులా మాయమైంది. తిరిగి అతని మోము గంభీరమైంది. కొద్ది క్షణాలక్రితం వికసించి సౌరభం వెదజల్లిన పుష్పం మరికొద్ది సేపట్లో వాడి కళావిహీనం చెందినట్టు తనమనస్సుకూడా ఎందుకిలా మార్పునొందుతుందీ ఈరోజు ప్రాతఃకాలంనుంచే నా మనసిలా ఎందుకు వ్యాకులనొందుతూంది? గతించిన స్మృతులు లొక్కటొక్కటిగా మానసంలో మెదిలి దహించివేస్తూ తనలో అశాంతిని రేపుతున్నాయ్? ఎవరినైతే తను మరిచిపోవాలని ఆశించి ఇంతదూరం వచ్చాడో; ఆ ఆశయే ఆడియాసయై, ఏ ప్రశాంత జీవితం కావాలని కోరకున్నాడో అదే తన పాలిట గగన కుసుమమై తనను వేధిస్తున్నాయి? భగవాన్! ఏమిటి ఈ శాపం?" ఇనాక్ గాఢంగా నిట్టూర్చి కుటీరపు తలుపులను ఓరగామూసి ముందుకు సాగాడు. అతని మనస్సంతా చెదిరిన సరస్సులా జ్ఞాపకాల అలలతో ఎగిసెగిసిపడుతూ హోరున శబ్దంచేస్తూ అల్లకల్లోలంగావుంది. కోయిల పాటలోని కమ్మదనం కాని. మయూరాల సుందర నృత్యంగాని అతని మనసుకు శాంతిని కలిగించలేకపోయాయి. చెంగు చెంగున గెంతుతూ దారికడ్డంవస్తున్న లేళ్ళను చూచి రోజులాగా పరామర్శించే బదులు విసుక్కుంటూ వాటిని తప్పించుకొని నడవసాగాడు. నీరెండతరిగి ఎండ తీవ్రం కావస్తోంది ఇనాక్ ముఖమండలం మీద ముత్యాలవంటి స్వేదబిందువులుము కున్నాయి. పరధ్యానంగా నడిచి మామిడి వృక్షం నీడలో చతికిలబడి నలుదెసలా పరికించి నిట్టూర్చాడు అతని మనస్సులోఏదో ఆవేశం-ఆవెదన పొంగి పొర్లుతూంది. "ప్రశాంతమయిన సరసులోకి రాయివిసిరి అల్లకల్లోలమవుతుంటే తమాషాచూచే పసిబాలురలా నిర్మలంగాసాగే నా జీవితంలోకి అమృత ప్రవేశించి అల్లకల్లోలంచేసి నేనిలా వ్యధ చెందుతూంటే తమాషాగా చూస్తోంది కాబోలు. సరస్సు కొన్ని గంటలకైనా తిరిగి నిర్మలంగా ఉంటుందేమో కాని. మనస్సనే సరస్సు అలాంటిదికాదే? బాహ్యంగా దూరమైన మానసకంగా నీడలా వెంబడిస్తూ తనను చిత్రవధ చేస్తూంది. అమృతను తను మర్చిపోయి శాంతిగా జీవించలేడా? బహుశ అమృతలాంటి కొందరి స్త్రీలకు పురుషుల జీవితాలను క్రీడాస్థలంగా భావించి అక్కడ కొంతసేపు సరదాగా వినోదించి వెళ్ళటం ముచ్చటేమో? జుత్తులోకి వ్రేళ్ళుదూర్చి పిచ్చిగా దువ్వుకుంటూ ఆవేదనతో తలపోస్తున్న ఇనాక్

## శుభవార్త

డాక్టర్లకు సాధ్యము కానివి, వదలివేయబడిన అన్ని వ్యాధులకు చికిత్స చేయబడును. కుష్ఠు, బొల్లి కేన్సర్, క్షయ, పిచ్చి నపుంసకత్వము సంతానములేనివారు కూడా శ్రీయోగిగారి చికిత్స వలన సంపూర్ణ ఫలమును బడయగలరు.

కావలసిన వారికి కాయకల్ప చికిత్స చేయబడును ఈ చికిత్స వల్ల దేహములో వున్న వ్యాధులు తొలిగిపోవుటయేగాక నూతనయవ్వనము కలుగును వివరము కోరువారు పోస్టుఖర్చులకు ఒక రూపాయి పంపవలెను.

అడ్రసు :
యోగాశ్రమము
పోస్టు: పెదవాల్తేరు
విశాఖపట్నము-3

తనభుజాన్ని ఎవరో మృదువుగా తట్టినట్టు అనుభూతికల్గి ప్రక్కకుచూచి ఆశ్చర్యపోయాడు. కాషాయ వస్త్రాలు ధరించి కమండలం చేతబట్టి, పొడవైన నెరిసిన గడ్డాన్ని చేత్తోదువ్వుకుంటూ, చిరునవ్వు చిందిస్తూ నిల్చున్నాడొక వృద్ధుడు. ముడతలుపడిన అతని మోములో ఏదోదివ్యతేజస్సు ఉట్టిపడ్తూంది. ఇనాక్ అయోమయంగా చూస్తున్నాడు. ఆ నవ్వే—ఆ చిరునవ్వే ఇనాక్‌ను అమితంగా ఆకర్షించింది. "హృదయంలో అశాంతి ఉన్నప్పుడు నిర్జన ప్రదేశంలోనికి వచ్చివున్నా, అశాంతే వుంటుంది. హృదయంలో పరిపూర్ణమైన శాంతివున్నప్పుడు వెయ్యిమందిమధ్య ఉన్నా ఏ అశాంతి పీడించదు. అది హృదయాన్ని బట్టివుంటుంది. నీవేదో అశాంతితో బాధపడుతున్నావని నీ వాలకమే చెపుతూంది. దాచుకోకుండా చెప్పునాయనా!" ఆ వృద్ధుని కంఠం ఆప్యాయతతో తొణికిసలాడ్తుంది. ఇనాక్ మంత్రముగ్ధలా విన్నాడు. అతనిరో ఏదోమాట్లాడాలని యత్నించి ఏదోఅంతర్ శక్తి అతన్ని బంధితుణ్ణి చేయటంతోమూగవానిలా చూస్తుండిపోయాడు. ఇనాక్ మౌనాన్ని ఆ వృద్ధుడు మరోవిధంగా భావించి "ఏం బాబూ సంశయిస్తున్నావ్?" ఆప్యాయతతో అన్నాడు.

అతి యత్నంమీద కంఠం పెకల్చుకొని ఇనాక్ "నా అంతరంగంలోని అశాంతిని ఇంత చక్కగా గ్రహించిన మీకు నా గురించి ఇక తెలియనిదే ముంటుందనే నా సంశయం" అన్నాడు. ఆ మాటలకు వృద్ధుడు చిన్నగా నిట్టూర్చి "పొరబట్టున్నావ్ నాయనా! నీవేదో గుడ్డి ఆధారాన్ని ఊతగా తీసుకొని నన్ను సర్వజ్ఞుడిగా భావిస్తున్నావ్. మనిషి మనసుకు ముఖం నిర్మలమైన అద్దంలాంటిది. నీ మోములోని విషాదాన్ని గమనించి నీవేదో అశాంతితో బాధపడుతున్నావని గ్రహించి నిన్నడిగానే కాని—మరేంలేదు" అంటూ కొన్ని క్షణాలు ఆపి ఇనాక్‌వంక పరిశీలనగాచూచి తిరిగి "నీకింకా సంశయంగా ఉన్నట్టుంది. ఆ ఏసు ప్రభువు సాక్షిగా నీగురించి నాకేమీ తెలియదు. నన్ను విశ్వసించు బాబూ" ఆ వృద్ధుని కంఠం జాలితో నిండివుంది. ఇనాక్ కనులలో ఏదో సంశయం లీలగా మెదులుతుంటే "మీరు క్రైస్తవ మత స్వీకారం చేశారా?" ప్రశ్నించాడు. ఆ చిత్రమైన ప్రశ్నకు ఆ వృద్ధుడు నివ్వెరపోతూ "ఏమిటి బాబూ నీప్రశ్న. ఇదా నీ సందేహం?" అన్నాడు. "పొరబాటుగా అడిగితే క్షమించండి. మీ వేషాన్నిబట్టి మీరు సదాచార బ్రాహ్మణులు బహుశా ఎవరోసన్యాసి అయివుంటారని భావించాను. కాని మీ మాటలద్వారా మా క్రీస్తుయెడా మీకు చాలా భక్తి, నమ్మకంకూడా చెప్తున్న ఇనాక్ మాటలకు ఆ వృద్ధుడు అడ్డువచ్చి గంభీర కంఠంతో "ఎంత అజ్ఞానివి నాయనా! ఇదా నీ సందేహం. అవాఙ్మన గోచరుడగు ఆ భగవంతునిగూర్చి ఇదమిద్ధమని చెప్పటం ఎవరితరం? వివిధ రకాల తీపి పదార్థాల నామాలు ఆకారాలు వేరైనా అందులోని రుచి, తీపి ఒక్కటే ప్రధానం అయినట్టు వివిధ నామాలతో, వ్యవహరింపబడి అవతారాలనెత్తిన ఆ భగవానుడుకూడాఒక్కడే ప్రజలలో నానాటికి జ్ఞానసంనశించి అక్రమాలు అవినీతి—అధర్మాలు మించిపోతుంటే ఆ సర్వాంతర్యామి చూడలేక తనే అనేక రూపాలతో, నామాలతో ఈ లోకంలో అవతరించి మనలో జ్ఞానోదయాన్ని గల్గించి సత్ప్రవర్తనులుగా చేయాలనే కాని మనలో మనకు ద్వేషాలు, భేదాలు కలిగించడానికి కాదు. జిలేబి, లడ్డు, మైసూర్‌పాక్ యీ మూడు పదార్థాల నామాలు, ఆకారాలు వేరైనా అందులో చక్కెర ప్రధానం అయినట్టు క్రీస్తు—రాముడు—అల్లా ఈ నామాంతరాలలో భేదముండవచ్చునేకాని ఈముగ్గురు ఒక్కరే. ఈ సత్యంగ్రహిస్తే నీకే సందేహం—భేదాలు కలుగవు బాబూ"! అన్నాడు "ఎంత చక్కని వివరణ" అప్రయత్నంగానే ఇనాక్ పెదిమలు విడివడ్డాయి. ఆ మాటలను విన్నట్టు ఆ వృద్ధుడు "ఏం బాబు ఇప్పటికైనా నీ అశాంతికి కారణమేమిటి తెల్పి మనస్తాపాన్ని తీర్చుకో. నన్ను—నీ ఆప్తుడిగా భావించి—చెప్పు—ఆవృద్ధునికంఠం అనురాగంతో తొణికిసలాడింది మండే అగ్నిపై చల్లగీరు చిందించినట్లు, బీటలువారిన భూమిపై వర్షపుజల్లు కురిసినట్లు, ఇనాక్ మండే ఎదపై ఆ వాక్కులుపన్నీటి జల్లులా కురిసినాయి. అతని గాంభీర్యం అంతా మంచులా నీరుకారిపోయింది కనుల కొలనులయ్యాయి. ఏదో ఆవేశంపొంగుతుంటే బిగ్గరగా "చెప్తాను—తప్పక చెప్తాను" అన్నాడు. ఇనాక్ మార్పులను గమనించిన ఆ వృద్ధుడు నిశ్చలంగానే ఎప్పటిలానే చిరునవ్వు చిందిస్తూనే వున్నాడు. "జీవితమంటే ఏమిటో తెలియని రోజులలో జీవితమంటే చందనవృక్షం లాంటిదని—ప్రేమంటే ఏమిటో తెలియని రోజులలో నా


'RATNAM'S N-OIL'

( పైపూతకు మాత్రమే)

అంగ నరములు బలహీనతచెంది, చిన్నదైనదో తిరిగి యధా ప్రకారం అయి పూర్తి సౌఖ్య మనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతిగలది సీసా రూ. 10/-లు. వి.పి. 1-50 కావలసినవారు అడ్వాన్సు పంపేది ఇందులో స్పెషల్ రకము అర్జంటు గుణమునకు రూ. 25-00లు. వి.పి. రూ. 2-00.

డాక్టర్ రత్నం సన్స్

(Estd. 1904)

మలకపేట బిల్డింగ్స్,
అజంపురా మార్కెట్ వద్ద,
హైదరాబాదు-36 ఆంధ్రప్రదేశ్




ఉల్లాసమును కలిగించునది
అత్యంత సువాసన గల
తాజా మరియు
పరిమళ మైనది.

బాలాజీ కాఫీ

తయారు చేయువారు
మలకపేట కాలనీ
హైదరాబాద్-36

హృదయమనే ప్రమిదలో అనురాగం అనే నూనెనుపోసి-అనుబంధం అనే వత్తిని వేసి ప్రేమ అనే జ్యోతినివెలిగించి తిరిగి ఏ శాప వశాల్తో ప్రమిదను పగులగొట్టి-నా హృదయంలో శూన్యమనే అంధకారంచేసి నిర్దయగా వెళ్ళిపోయింది అమృత. అది అమృతదోషమో లేక విధే నాపైపగబూని పెనుగాలి రూపంతోవచ్చి అంధకారంచేసి వెళ్ళిందోకాని-ఏమైనా ఆ పగిలిన ప్రమిద లాగే నా హృదయంకూడా విరిగిపోయింది పగిలిన ప్రమిదను అతికించిన-విరిగిన ఈ హృదయాన్ని అతికించడం అసాధ్యం. అమృత నాకిలాంటి ద్రోహం చేస్తుందని-నేననుకొనివుంటే-అబ్బా-ఎందుకు గతించిన గతాన్ని త్రవ్వటం దానివల్ల నాకు మిగిలేది కన్నీరే. కాని తీయని స్మృతులుకాదు కాని ఎంత ఆరాధించి. ప్రేమించి. అభిమానించిన వ్యక్తి దూరం అయిపోతే ఆ నాటి బాధ అనుభవిస్తేతప్ప అర్థంకాదు పంచ భక్ష్య పరమాన్నాల భుజించేవాడికి అంబలి రుచిచూసినప్పుడూ-ధగ ధగమని మెరిసే లైట్లకాంతిలో ఎప్పుడూ వుండేవాడిని తీసి కెళ్ళి గాఢాంధకారంతోనికి త్రోసినప్పుడూ వాళ్ళనుభవించే బాధ వర్ణనాతీతం. సరిగ్గా అలాగే అయింది నా స్థితి అమృతతీయని పల్కులనే రుచిచూస్తూ. మెరిసే ఆమె నేత్రాలలోకి చూస్తూ సర్వమూ మర్చిపోయే వాడిని. కాని నాకా భాగ్యాన్నికూడ దూరం చేసి నా జీవితం అంధకార బంధురంచేసి వెళ్ళిపోయింది అమృత. నా హృదయంలో వెలిగే దేవతగా, నా కనులలో మెరిసేకను పాపలుగా భావిస్తూ తీయని కలలనే కంటూ భావి జీవితంపై కొండంత ఆశతో అమృతను వదలలేకవదలి వీడ్కోలు తీసుకొని "ఎం ఏ." చదవటంకోసం హైద్రాబాద్ వెళ్ళాల్సివచ్చింది. గిర్రున రెండు సంవత్సరాలు తిరిగిపోయాయి పరీక్షలు ముగియగానే హద్దులుమీరిన ఆనందంతో అమృతను చూడాలనే తహతహతో మరుసటి రోజే గద్వాలకు వచ్చేశాను. అమృతను చూచేసరికి నా హృదయమే బ్రద్దలవుతుందా అనిపించింది. కన్నెగా మిసమిసలాడుతూనన్ను మురిపించే అమృతగాకాక-ఇల్లాలుగా నాకు దర్శనమిచ్చింది. నాదనుకున్న నాఅమృత పరాధీనమైపోయింది. కనీసం "శుభలేఖ" కూడా నాకుపంపక ఆమె ఎందుకలా పెళ్ళి చేసుకుందో అర్థంకాక హృదయం పగిలే ఆవేదనతో, ఆవేశంతో ఒకసారిఅమృతను ఏకాంతంగా కలిసి అడిగాను. "ఇనాక్-నిన్ను క్షమించమని అడిగే అర్హతకూడా లేదు. నిన్ను నా హృదయంలో ఎంతో ఆరాధించి పూజించాను కాని-కాని యీనాడు నీపైన నాకిటువంటిభావంలేదు. నన్ను నీవెంతగానో శపిస్తుంటావని నాకుతెలుసు. కాని నేనేం చెయ్యలేను. ఈ స్థితికి కారణభూతులైన నా తల్లిదండ్రుల ధిక్కరించి వాళ్ళప్రాణాలుతీసి తెగించి నిన్ను పెళ్ళి చేసుకోలేకపోయాను మా కుటుంబం బీదది దానికితోడు సంతానం ఎక్కువ.

—సశేషం.

డా॥ రాజగోపాలాచార్యులు

ఎ. ఎం. పి. (రిజిష్టర్డు) వారి

# నవజీవన్

( బలవర్థక సంజీవి )

అశ్వగంధే శతావరి. బ్రాహ్మీ విదారి, ద్రాక్ష, రత్నపురుష, మిశ్రత్రయం, అర్జున, బబ్బుల, అమలక, శారిబ మొదలగు బలవర్ధకములగు అనేక ఫలవగల మూలికల సమ్మేళనముచే శాస్త్రీయముగా తయారుచేయబడి, ఇప్పటి కనేకులచే వాడబడింది దీని అద్భుతగుణము వేనోళ్ళ ప్రకటింపబడుచున్నది. దీని సేవలవలన ఏకారణముచే చెడి పలుచబడిన వీర్యమునైన , వెంటనే గట్టిపరచి, మధ్యనపుంసకత్వము. సీఘ్రస్కలనము, స్వప్నస్కలనము, శుక్లనష్టము, గుండెదడ, ఆయాసము, నిక్కాకలు, నీరసముగా యుండుట, కాళ్లుచేతులు లాగుట, మంటలు, తిమ్మెర్లు, మలబద్ధకము, ఆకలి లేకపోవుట కడుపులోమంట, గుండెలోమంట, నిద్రపట్టకపోవుట, మొదలగు సమస్త వ్యాధులు అనతి కాలములో నివారించి అపరిమిత వీర్యవృద్ధి, నరములకు పటుత్వము, అధికబలము, సంభోగశక్తి ఉత్సాహము. ఆనందము, కలుగచేయువర ప్రసాదిని; స్త్రీలు, పురుషులు, బాలురు, వృద్ధులు వయోభేదములేక అన్ని ఋతువులందును నిర్భయముగా వాడతగిన అత్యద్భుత ఓషధీరసాయన మిదియే, వేయేల ఒకసారి వాడిన మీరే దీని ప్రభావమును వెల్లడి చేయగలరు.

వెల పెద్దసీసా 1 కి రు 4-50 చిన్నసీసా 1 కి 2-50

రాజ్యలక్ష్మి ఫార్మెస్సు,

మచిలీపట్నం.